


# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు
– ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



## తెనాలి రామకృష్ణ – 2

[Note: Master Venkateshwar as Tenali RamaKrishna’s son]

విద్యానగరానికి గుడ్డల మూటతో ప్రయాణ సన్నాహాలు.

తెనాలి రామకృష్ణ కవిగారి తల్లి అతని భార్యతో: మాధవుని బట్టలుకూడా తీసుకున్నావా అమ్మా.

పిల్లవాడు: నేనే ఏరి మూటకట్టాను. అమ్మ మరిచేపోయింది నానమ్మా.

నానమ్మ: ఘటికుడివేలే. నాన్న సంపాదించే బహుమానాలన్నీ మూటగట్టి తీసుకురా.

కవి ప్రవేశం: నువ్వుమాత్రం ఇక్కడెందుకమ్మా? కండ్లన్నీ మామీదపెట్టుకుని.

తల్లి: అందరం వెళ్ళిపోతే ఈ ఇల్లేం కావాలి? ఇంట్లోవున్న తల్లేం కావాలి ? ( For them, the deity really coexists with them). నేనీ గడ్డ కనిపెట్టుకుని మిమ్మల్ని చల్లగా రక్షించమని పూజిస్తూవుంటా.వెళ్ళి అమ్మకి దణ్ణం పెట్టండమ్మా. –అందరూ పూజామందిరంలోకి వెళ్ళి దేవికి, పెద్దామెకి నమస్కరిస్తారు.

రా.కృ.కవి: వెళ్ళొస్తామమ్మా.

తల్లి: సుఖాన వెళ్ళి,లాభాన రండి. (తల్లి దీవెన). తండ్రీ! ఎరగని దేశం. మనసెరుగని మనుషులు. ‘రాజులతో చెలిమి పాములతో చెలగాటం’ అంటారు. ఆకతాయి పనులు చెయ్యకుండా అదునెరిగి మసలుకో నాయనా. –కోడలితో: ఇకనుంచి తల్లివైనా,ఇల్లాలివైనా నువ్వే కమలా. ఒక కంట కనిపెట్టి జాగ్రత్తగా కాపాడుకో అమ్మా. [ కొడుకు దుందుడుకు స్వభావం, తొందరపాటు వగైరా గుణాలను కాచి వడపోసిన తల్లి హెచ్చరిక. Such elders existed in every household in that period, to give sane, worldly-wise advice at an opportune moment.]

కమల: అలాగే అత్తయ్యా.

పిల్లవాడు: వస్తాను నానమ్మా. ఇల్లు జాగ్రత్త.

నానమ్మ: హోరి భడవా. నాపాఠం నాకే అప్పజెప్పావ్?

కవి: వస్తామమ్మా.

తల్లి: వెళ్ళి రండి నాయనా.

కమల: వస్తానత్తయ్యా.

అత్తయ్య: వెళ్ళిరా అమ్మా. సుఖంగా వెళ్ళిరా. ★★★

బాటసారులైన వాళ్ళకు దారిలో కొండజాతివాళ్ళ గ్రామదేవత జాతర కనిపిస్తుంది.

కాళీమాత నిలువెత్తు విగ్రహంవద్ద పూజారి: ఈ జీవాన్ని తీసుకుని మమ్మల్ని చల్లగా చూడు తల్లీ. ఓ తల్లీ–ఓ తల్లీ – కేకలతో డప్పుల మోతలతో వాతావరణం భయంకరంగా మారుతుంది.

కవి: ఆగండి——బలిపశువు నల్ల మేకపిల్లని ఎత్తుకుని——నోరులేని జంతువుని అన్యాయంగా చంపడానికి వీల్లేదు.

పూజారి: అమ్మోరికి బలిస్తాం––అన్నాం. ఇవ్వాల్సిందే. వదులు.

కవి: వదల్ను.

మరొకడు: ఒగ్గమంటే.

కవి: వదలను. మీకు పిల్లాజెల్లా లేరా? దయాదాక్షిణ్యం లేదా? మీ అజ్ఞానానికీ, మూఢ విశ్వాసాలకూ మూగజీవాలని బలి చేస్తారా? వీల్లేదు. –మేకపిల్లను దూరానికి విసిరేస్తాడు.

పూజారి: పరిగెత్తండిరా. పట్రండి.

కవి: ప్రాణాలకోసం పరుగెత్తే జీవాన్ని పట్టుకుని బలిచేస్తారా? మీకు హృదయం లేదు. మీరు మనుషులుకారు. ఈ మహంకాళి కరుణగల తల్లికాదు. రక్తంతాగే రాక్షసి.

ఒకడు: ఏంటా పేలాపన?

పూజారి: అపశారం. అపశారం. ఆ కూతకుయ్యకు. కళ్ళు పోతాయ్. అమ్మకి కోపమొస్తే పీక్కు తింటది.

కవి: అమ్మని చూస్తే మీకంత భయమైతే రండి. నన్ను బలివ్వండి . మీ మొక్కు చెల్లించుకోండి. మీ తల్లిని సంతోషపెట్టండి. [ప్రసంగాలతో, త్యాగాలతో మనుషులు మారుతారా? ఇప్పటికి ఎంతమంది ప్రవక్తలు, బోధకులు మార్పుకోసం ప్రయత్నించారు? సాక్షాత్తు దేవుడే దిగివచ్చి గీతను ప్రవచించాడే? మనుషులు విన్నారా? వీసమెత్తు మారారా?]

వారిలో ఒక్కడు: ఏం? బెదిరిపోతామనుకున్నావా?

పూజారి: ఆగు.దించరా కత్తి. –కవి భార్య భయంతో భర్తని పట్టుకుంటుంది.––: పదండ్రా.వేరేచోట చేద్దాం. –విగ్రహంతో: మాతప్పేం లేదు తల్లీ. పానకంలో పుడకలా ఈ అయ్యోరు అడ్డం ఒచ్చేడు. ఈ అపశారానికి రేపు రెండు మేకాలిస్తాం మాయమ్మో. చెమించు తల్లా. ఎల్దాం పదండి. ఇగో. చేసిన ఘనకార్యం చాలుగాని –ఓ బేమ్మడా. రాత్రికి ఈ చోటు పదిలం కాదు.

కవి: మేమిక్కడే పడుకుంటాం. మీరు వెళ్ళండి.

పూజారి: అర్ధరాత్రివేళ అమ్మోరు కదులుద్ది. కనపడ్డ జీవాన్నల్లా కబళిస్తది.

కవి: నాకా భయం లేదు. మీరు వెళ్ళండి.

పూజారి: నువ్వు పోతే పోయేవు. ఆడకూతురు, కుర్రాడు ఉన్నారు . కానుకో.

కమల: ఉంటే అందరం ఉంటాం. పోతే అందరం కట్టకట్టుకుని పోతాం. మీరు వెళ్ళండి. (భారతీయ మహిళ–పతివ్రత—— నవీనులమనుకునేవారికి ఈ భావన హాస్యాస్పదం)

పూజారి: మీ కర్మకి నేను కర్తనా?——నిష్క్రమిస్తాడు. ( కొండల్లో కోనల్లో కూడా Philosophy గుబాళిస్తుంది) –రాత్రి మంటపంలో –

కవి: బజ్జో నాయనా. హాయిగా చల్లగాలి వీస్తుంది. –తల్లి వీవనతో వీస్తుంది.

పిల్లవాడు: అమ్మా.పెద్దపులి వస్తే?

తల్లి: రాదులే. నెగడు మండుతోందిగా?

కవి: ఐనా అది అమ్మవారిముందుకి రావడమే? భయం లేదులే పడుకో. –భార్యతో:నువ్వూ పడుకుంటావా? – ఆమెకూడా నడుం వాలుస్తుంది. అర్ధరాత్రి అమ్మవారు ప్రళయ భీకర రూపం దాల్చుతుంది.

రామకృష్ణకవి నిర్భయంగా: ఈ కరాళ రూపమేమిటి? నువ్వు అమ్మవా? నీ ఆహారమేమిటి? నీ ఆకారమేమిటి? ఈ రూపాన్ని నీ బిడ్డలకి చూపి భయపెడతావా? ఎందుకు వేశావమ్మా ఈ వేషం? కబళిస్తావా? రా–మింగు. హుం.హుం. మింగుడుపడతాననుకున్నావా? నీ గొంతుకు అడ్డం పడతా. నేనెవరో తెలుసా? నీ స్వామి కంఠంలో కాలకూటానికి స్వయానా తమ్ముణ్ణి. –జగన్మాత భీకర రూపం ఉపసంహరించి ప్రసన్నంగా ప్రత్యక్షమౌతుంది.

కవి: జగదంబా.ధన్యోస్మి. అలా చూడమ్మా. ఇదీ నీ రూపం. ఇప్పుడు మా అమ్మవయ్యావు. ఇలా ప్రసన్నంగా అనుగ్రహించాలిగాని ఏమిటమ్మా ఆ బీభత్సం?

దేవి: బిడ్డా. ప్రపంచమంతా నామూర్తిని చూసి చేతులు జోడిస్తుంటే నువ్వు నిలదీస్తున్నావు? భయం లేదా?

కవి: ఎందుకమ్మా భయం? ప్రపంచం నిన్ను చూచి భయపడుతోందంటే వారి మానసిక పరిస్థితే కారణం. వారి అజ్ఞానానికి అది నిదర్శనం. నా తల్లి ముందు నేను భయపడుతున్నానా? నీ ముందూ అంతే? నీ పిల్లలు అజ్ఞానంలోపడి అల్లాడుతూవుంటే చూస్తూ ఊరుకుంటావా? వారిని సరిదిద్దవలసిన ధర్మము, విద్య బోధించవలసిన బాధ్యత నీకు లేదా తల్లీ. స్వార్థపరులై జంతుహింస చేస్తూవుంటే, రాక్షసుల్లా తాండవం చేస్తే చూస్తూ ఆనందిస్తావా? ఆ అన్యాయఫలం అనుభవించి కులుకుతావా? చెప్పు. ఇదేనా నీ అంతఃకరణ? ఇదేనా నీ మాతృత్వం? చెప్పవమ్మా. నిర్మొహమాటంగా నిన్ను అడుగుతున్నాను. ఇక ఆగ్రహించినా అనుగ్రహించినా నీవే.

దేవి: నీ అమాయకత్వానికి, నిర్మల హృదయానికి ఆనందిస్తున్నాను. అనుగ్రహిస్తున్నాను. –రెండు చేతుల్లో రెండు పాత్రలతో: ఇది విజ్ఞానం. ఇది ధనం. ఏది కావాలో కోరుకో.

కవి పాలు, పాయసంగల పాత్రలు తీసుకుని : ఇది విజ్ఞానం. ఇది ధనం.-- ఇది ధనం. ఇది విజ్ఞానం. –కొంటెగా వాటిని కలిపి: ఆరగించానమ్మా. ఇప్పుడు నేను విజ్ఞాన ధనుణ్ణి ఔతానా?

దేవీ: ఔతావు. నీ విజ్ఞానం వినోదానికే పనికివస్తుంది. నీ ధనం పరులకేగాని నీ సుఖానికి ఉపయోగించదు. అమ్మ మాట నిరాకరించిన ఫలితం అనుభవించక తప్పదు. "వికటకవి"వి ఐపోతావు.

కవి: వికటకవిని ఔతానా? ఆ అదృష్టం నాకేగాని, ఇంకెవరికీ, ఏ కవికీ అబ్బలేదమ్మా. ఈ దెబ్బతో వినోదం వెదజల్లుతా. గుండెల్లో భయంకరాగ్నిగోళాలు బ్రద్దలౌతున్నా ప్రజలను కవ్వించి నవ్విస్తాను. తల్లీ కలకాలం మమ్ము చల్లగా చూడు. తల్లీ అంబా– ధన్యోస్మి. జగదంబా–ధన్యోస్మి. –మోకరిల్లుతాడు. --లేచి—అమ్మా జగదంబా.

భార్య కమల: భయంతో—చెప్పండి. ఏం జరిగింది?

కవి: అంబ కనిపించింది. నన్ను కరుణించింది. నేను వికటకవిని వికటకవిని.—(అమ్మకి)పిల్లవానిని చూపించి: ఇదిగో నీ మనవడు. నాకంటె ఘనుడు. వీడినీ ఓకంట కనిపెట్టు. ★★★

కుటుంబం పాదచారులై విద్యానగర ప్రవేశం. కుడ్య శిల్పాలు, బజార్లు చూసుకుంటూ సత్రం చేరుకుంటారు. ★★★

(సశేషం)

★★★

COMMENTS